www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 30 నవంబర్ 2025
5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

5న మెగా పేరెంట్ టీచర్ మీట్ 3.0

ప్రజాశక్తి - అమలాపురం

పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీట్ 3.0 వచ్చే నెల 5న షెడ్యూల్ ప్రకారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కలిసి పనిచేసే ఉత్తమ అవకాశా న్ని మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ చక్కటి వేదికని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సా ధించి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లి దండ్రులు హాజరయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేసి చక్కగా నిర్వ హించాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం 5న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు మెగా పేరెంటు సమావేశం ఉంటుందని ఆయన అన్నారు.

ఉత్సాహంగా.. బాలోత్సవం..

సభలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

- 3వ గోదావరి బాలోత్సవం ప్రారంభం
- బాలోత్సవ థీమ్ సాంగ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

పిల్లల్లో వ్యక్తిత్వ వికాసానికి గోదావరి బాలోత్సవం దోహదం చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నగరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలో 31 గోదావరి బాలోత్సవంలో మంత్రి దుర్గేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బాలోత్సవ పతాకాన్ని గోదావరి బాలోత్సవ ఆహ్వాన సంఘం అధ్యక్షులు, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు, ఆహ్వాన సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌విఎస్.కృష్ణకుమార్ ఆవిష్కరించారు. అనంతరం సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడారు. విద్యాబోధనతో పాటు పిల్లల్లో దాగివున్న సజనాత్మక శక్తులను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలోత్సవం స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు, సిసిసి ఎండి పంతం కొండలరావు, ప్రముఖ నాట్యాచారి సప్పా దుర్గాప్రసాద్ మాట్లాడారు. గోదావరి బాలోత్సవ లక్ష్యాలను ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.తులసి వివరించారు. బాలోత్సవ థీమ్ సాంగ్‌ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ కె.వాసుదేవరావు, ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిరుపాడ్యం, ఎల్‌బిసి సీనియర్ మేనేజర్ సత్యనారాయణ సాహు, బాలోత్సవం నిర్వాహకులు టి.క్రాంతికుమార్, ఆర్గనైజర్లు నవీనకుమార్, కోలా సత్యనారాయణ, పువ్వుల ఆనంద్ పాల్గొన్నారు.



గోదావరి బాలోత్సవంతో పండగ వాతావరణం

రాజమహేంద్రవరంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న బాలోత్సవంతో విటి డిగ్రీ కళాశాల ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపిస్తోంది. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి తరలి వచ్చిన విద్యార్థులతో కళాశాల మైదానం కళకళలాడింది. వివిధ వేషధారణలతో పిల్లలు ఒకే చోట చేరడం, తమ కోసం ఏర్పాటు చేసిన స్టేజీల వద్ద ఒకరిని, మరొకరు పలుకరించుకుంటూ సందడి చేశారు. పిల్లల పండుగకు ముందు నుంచే నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కళాశాల ప్రాంగణం ప్రారంభంలోనే రెండు రోజుల ప్రోగ్రాంలు తెలుపుతూ భారీ ప్లెక్సీ ఏర్పాటు చేశారు. సీనియర్, జూనియర్ ప్రోగ్రాంలను విడివిడిగా ఏర్పాటు చేశారు. ఆయా ప్రోగ్రామ్‌లకు అనుభవజ్ఞులైన జడ్జీలను నియమించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఏవిధమైన ఇబ్బందులూ కలుగకుండా స్టేజీల వద్ద కుర్చీలు, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రత్యేక రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేశారు. వాలంటర్ల ద్వారా ఈ హెల్ప్‌లైన్ నుండి సేవలు అందించారు. విద్యార్థుల కోసం ప్రత్యేక టాటూ సెంటర్ ఏర్పాటు చేసి ఉచితంగా టాటూలు వేయించారు. ఈ టాటూ సెంటర్ ఉదయం నుంచి సాయంత్రం వరకూ విద్యార్థులతో సందడిగా ఉంది. ఉత్సవాలకు హాజరైనవారందరికీ ఉచిత భోజన సదుపాయాలు కల్పించారు.

బాలోత్సవంలో పాల్గొన్న చిన్నారులు, పెద్దలు

బాలోత్సవానికి తరలి వస్తున్న చిన్నారులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

బాలోత్సవం చాలా బాగుంది

బాలోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శనివారం మంచి వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ భయటకు వస్తుంది. రెండో రోజు కూడా కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. విద్యార్థులు తమ ప్రతిభను తెలియపర్చుడంతో పాటు ఆనందంగా గడిపారు.

- రత్నం టీచర్, వెంకాయమ్మపేట, ఎంపిపి స్కూల్

పిల్లల్లో చురుకుదనం పెరుగుతుంది

ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో భయం పోతుంది. తద్వారా చురుకుదనం పెరుగుతుంది. విశాలవంతమైన కళాశాల ప్రాంగణంలో మంచి వాతావరణంలో ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు ఒకరి అభిప్రాయాలను మరొకరు పంచుకునే పరిస్థితులు కల్పించారు. భవిష్యత్తులో ఇదే తరహాలో నిర్వహించాలి.

-శ్రీదేవి, హెచ్‌ఎం, కడియం మండలం

నిర్వాహకులకు అభినందనలు

బాలోత్సవ మొదటి రోజు విజయవంతంగా ముగిసింది. అందుకు నిర్వాహకులతో పాటు వారికి సహకరించిన వాలంటీర్లు, జడ్జీలకు ప్రత్యేకంగా అభినందనలు. తొలి రోజు కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకూ ఎటువంటి ఇబ్బందులూ లేవు. ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ పాటించారు.

-పిఎస్.రవికాంత్, సీనియర్ జర్నలిస్టు.

చాలా ఆనందంగా ఉంది

పాఠశాల స్థాయి విద్యార్థులతో ఒకే ప్రాంగణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం చాలా శుభపరిణామం. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఒకే చోటకు చేర్చి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వాహకులు మంచి కార్యక్రమం నిర్వహించారు. రెండో రోజు కూడా ఇదే వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగుస్తుంది.

-జడ్జి రేలంగి ఉదయ భాస్కర్

6 వరకూ 'పది' పరీక్షల ఫీజు చెల్లింపు గడువు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపునకు డిసెంబర్ 6 వరకూ గడువు పెంపు చేస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ పరీక్షల డైరెక్టరేట్ ఉత్తర్వులు జారీ చేసిందని డిఇఒ డాక్టర్ ఎస్‌కె.సలీం బాషా శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలకు చెందిన రెగ్యులర్ విద్యార్థులు వచ్చే ఏడాది మార్చి 16 నుంచి 30 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు ఫీజు చెల్లింపునకు నవంబర్ 30 కాగా, విద్యాశాఖ ఫీజు చెల్లింపునకు డిసెంబర్ 6 వరకు గడువు పెంచి నట్లు చెప్పారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబర్ 7 నుంచి 9 లోపు చెల్లించవచ్చునని, రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి 12 లోపు, రూ.500 అపరాధ రుసుముతో డిసెంబర్ 13 నుండి 15 లోపు చెల్లించవచ్చున్నారు. అలాగే హాల్ టికెట్ లో పేరు లేదా ఇతర వివరాలు తప్పుగా నమోదైతే వాటిని సవరించుకోవడానికి డిసెంబర్ 16 నుంచి 20 వరకు వెసులుబాటు కల్పించామన్నారు.

ఆటలతో చిన్నారులకు బోధన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శనివారం చిన్నారులకు ఆటల ద్వారా పాఠాలు బోధన చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీకారం చుట్టింది. వీరిలో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కిట్లు అందజేసింది. దీనిలో బొమ్మలు పజిల్స్ కథలు ఫ్లాష్ కార్డులు, తదితర వాటిని ఆడుకుంటూ అక్షరాలు అంకెలు రంగులు ఆకారాలు నేర్చుకునేలా ఉన్నాయని పాఠశాల హెచ్‌ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ తెలిపారు.

కార్టూన్ 'నిజం'



శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - అమలాపురం

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలని ఎస్‌పి రాహుల్ మీనా అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులతో శనివారం నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని ఆయన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిధిలో నమోదైన పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం ఉండకూడదన్నారు.. ప్రత్యేకించి మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, ఛార్జిషీట్‌లను దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారి తమ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్‌పి ఎవిఆర్‌పిబి.ప్రసాద్, అమలాపురం డిఎస్‌పి టిఎస్‌ఆర్‌కె.ప్రసాద్, కొత్తపేట డిఎస్‌పి.మురళీ కృష్ణ, రామచంద్రపురం డిఎస్‌పి రఘువీర్, ఎఆర్ డిఎస్‌పి సుబ్బరాజు, డిసిఆర్‌బి సిఐ మురళీకృష్ణ, ఎస్‌బి సిఐ పుల్లారావు, ఎఆర్ ఆర్‌ఐ ఎ.కోటేశ్వరరావు, జిల్లాలోని సిఐ, ఎస్‌ఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి రాహుల్ మీనా

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి అమలాపురం

ఎయిడ్స్ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర అన్నారు. శనివారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుండి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి ఎయిడ్స్ వ్యాధి నివారణకోరకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవి ఉన్నవారికి ప్రేమ, గౌరవం, అండ, ధైర్యం ఇవ్వాలన్నారు ఎయిడ్స్ లేని భవిష్యత్తు నిర్మిద్దామన్నారు. ఎయిడ్స్‌పై అవగాహన సమాజానికి రక్షణ సహనుభూతి పెద్ద శక్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్.భరత లక్ష్మి, వైద్యులు, సిబ్బంది రామ రాజు, రాఘవేంద్రరావు, గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ

సాయిబాబాకు ఘన నివాళి

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణ జనసేన పార్టీ మాజీ అధ్యక్షులు పిండి సాయిబాబా 3వ వర్ధంతిని శనివారం ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఘన నివాళులర్పించారు. పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు, సాయిబాబా అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో సమావేశమై ఆయన సేవా కార్యక్రమాలు, ప్రజల సమస్యల పట్ల చూపిన చిత్తశు ద్ధిని స్మరించు కున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొర్రా వెంకటేశ్వరరావు, పిండి అమరావతి, ఆశెట్టి ఆదిబాబు, గొలకోటి విజయలక్ష్మి, మహత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులు, నాయకులు నల్లా చిట్టిబాబు, గోకరకొండ లక్ష్మణ రావు, పిండి కుమార్, సలాది పెదబాబు, నల్లా పరమే శ్వరరావు, వుద్దిక పెదబాబు, లింగోలు కృష్ణ, పిండి సురేష్, పట్టణ ప్రముఖులు, నాయకులు, సాయి బాబా అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సాయిబాబా విగ్రహం వద్ద ప్రముఖులు తదితరుల నివాళి

బాధితునికి రమణారావు రూ.30 వేల సాయం

ప్రజాశక్తి - అమలాపురం

దీపావళి బాణసంచా పేలి గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స అనంతరం అమలాపురం తొమ్మిదవ వార్డుకు చెందిన కుంచె రమేష్ ఇంటి వద్ద కోలుకుంటున్నాడు. అతనిని శనివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు పరామర్శించారు. బాధితుడు రమేష్‌కు వైద్యం నిమిత్తం రూ.30 వేలు చెక్కును అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సాయం అందించిన రమణారావుకు రమేష్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, మాకే సిద్ధు, గుబురు సాయి, గంటి చిరంజీవి, కంచర్ల జాన్సన్, గంటా లక్ష్మీ ప్రసాద్, నేరేడు మిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌కు వైద్యం కోసం చెక్కు అందిస్తున్న రమణారావు

ఉపాధ్యాయులకు క్రీడా పోటీల నిర్వహణ

కపిలేశ్వరపురంలో ఆటల పోటీలు ప్రారంభిస్తున్న ఎంఇఒ

ప్రజాశక్తి - యంత్రాంగం

మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపా ధ్యాయులకు శనివారం క్రీడా పోటీలు శనివారం నిర్వహి ంచారు. అందుకు నిర్వాహకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: మండల కేంద్రమైనకపిలేశ్వరపురం జడ్‌పి ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు నిర్వహించే మండల స్థాయి ఆటల పోటీలు ఎంపీకలను ఎంఇఒ-2 విజయకుమార్, క్రస్టర్ హెచ్‌ఎం వంగా శ్రీనివాస్ ప్రారంభించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచిఈ పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయుల్లో పురుషులు క్రికెట్, మహిళలు త్రో బాల్ జట్లను ఎంపిక చేశారు. ఈ రెండు జట్లు డిసెంబరు 13, 14 తేదీల్లో రామచంద్రపురం లో జరిగే డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీల్లో పాల్గొంటారని ఎంఇఒ-2 తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మేకా సత్యనారాయణ, లెహర్ బేగం, నాగూర్ బీబీ, పాతిమా, సంధ్య, రవి కుమార్, ఉపాధ్యాయులు రమణారావు, రామ లక్ష్మణ రాజు, ఇల్లూరి సూరిబాబు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** మండల కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు క్రికెట్, త్రో బాల్ పోటీలను ఐ.పోలవరం జెడ్‌పిపి హైస్కూల్ వద్ద హెచ్‌ఎం వీధి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎం ఇఒ ఎస్‌కె.కొండా రెడ్డి సమక్షంలో శనివారం ప్రారంభించారు. వీరిలో కొంత మంది మండల స్థాయిలో గెలుపొందారు. వారిని వచ్చే నెల 6న జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని మండల కోఆర్డినేటర్ పి.సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు డివిజన్ స్థాయి పోటీల్లోను ఎంపికైన వారిని పలువురు అభినందించారు. **పి.గన్నవరం:** బోధనతో నిత్యం సతమతమవుతున్న ఉపాధ్యాయులతో క్రీడా చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా మండల స్థాయి క్రీడా పోటీలు ఏర్పాటు చేశామని ఎంఇఒ కె.హెలినా పేర్కొన్నారు.పి.గన్నవరం హైస్కూల్లో మండల స్థాయిలో టీచర్స్ గేమ్స్‌లో భాగంగా శనివారం మహిళలకు త్రోబాల్, పురుషులకు క్రికెట్ సెలక్షన్ నిర్వహించి మండల జట్టుకు ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో సిహెచ్. వీరభద్రానందం, హెచ్‌ఎం కె.ఉమాదేవి, వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిఇటిలు పాల్గొన్నారు.

పి.గన్నవరం హైస్కూల్లో మాట్లాడుతున్న ఎంఇఒ హెలినా

భూయజమానులకే పూర్తి హక్కులు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గ్రామాలలో ప్రతిపాదిత 22 ఎ భూముల రీ సర్వేతో నిజమైన హక్కుదారులకు హక్కులు సంక్రమిం పచేయడం జరుగుతోందని ఆర్‌డిఒ కె.మాధవి తెలిపారు. శనివారం ఎ.వేమవరంలో రెవెన్యూ, సర్వే విభాగాలు సంయుక్తంగా ప్రతిపాదిత 22 ఎ భూములను క్షేత్రస్థాయి లో రీ సర్వే చేస్తున్నారు. ఈ సర్వేను ఆర్‌డిఒ పరిశీలించి సర్వే బృందానికి తగు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ ఈ సర్వేలో వివిధ మండలాలు, గ్రామాలు కావలసిన జాగ్రత్తతో పరిశీలన చేసి, భూముల స్థితిగతులను ప్రతీకరిస్తూ సమగ్ర నివేదికలు రూపొంది స్తారన్నారు. 22 ఎ జాబితాలో ఉన్న భూములపై నిషేధాలను తొలగించి, భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకు ఈ చర్యలు తీసుకోవడంతో పాటుగా ఆక్రమణదారులను గుర్తించి తగిన చర్యలు చేపడతామన్నారు. భూముల రికార్డులను సరిగ్గా పరిశీలించి, పక్కా సర్వే చేస్తున్నామని అన్నారు. ఈ రీ సర్వేలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె.ప్రభాకర్, తహశీల్దార్ దివాకర్, స్థానిక విఆర్‌ఒ పి.శ్రీనివాసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎ.వేమవరంలో సర్వేపై బృందానికి సూచనలిస్తున్న ఆర్‌డిఒ

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి లంకకు చెందిన పితాని సూర్యనారాయణ వెంకట రమాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామిని శనివారం దర్శించు కున్నారు. శ్రీ స్వామివారి అన్న ప్రసాద ట్రస్టుకు రూ.10,116 విరాళాన్ని సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్య నారాయణ రాజు తెలిపారు వీరికి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ(చక్రి) శ్రీ స్వామివారి చిత్రపటం అందజేసి అభినందనలు తెలిపారు.

బాల బాలాజీ స్వామి ఆలయ ఆదాయం రూ.2.72 లక్షలు

అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానమునకు శనివారం వివిధ విభాగాల ద్వారా రూ 2,72,239 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం. సత్యనారాయణ రాజు తెలిపారు ఇందులో నిత్యాన్నదాన ట్రస్టు కురూ రూ.89,450, శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు రూ.20,116 ఆదాయం సమకూరిందన్నారు. 5వేల మంది యాత్రికులు స్వామివారిని దర్శనం చేసుకోగా 2,800 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారన్నారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ధర్మకర్త చక్రి

పరిశీలించిన ఎంపిడిఒ సిహెచ్.సుబ్రహ్మణ్యం

ఈతకోటలో శానిటేషన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - రావులపాలెం

ఈతకోట గ్రామంలో ఎంపిడిఒ సిహెచ్.సుబ్రహ్మణ్యం శనివారం ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ తనిఖీ చేశారు. ఆయన పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం 134 అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పనితీరును పరిశీలి ంచారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం అందించి సెంటర్ జాగ్రత్తగా నిర్వహించాలని కార్య కర్తను ఆదేశించారు. ఎస్‌డబ్ల్యు పిని షెడ్ పరిశీలించి కార్యదర్శికి శర్మకు పలు సూచనలు చేశారు. ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం విరివిగా చేపట్టి పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్లోరినేషన్ విధిగా చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ వేగుళ్ల చిత్రపటానికి క్షీరాభిషేకం

తూర్పులో 'మండపేట' విలీనంపై సంబరాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండపేట నియోజకవర్గాన్ని తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయడంపై కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ప్రజలు సంబరాలు నిర్వహించారు. అఖిలపక్షం చేసిన పోరాటంతో పాటు రాష్ట్ర అంగనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు చేసిన కృషి ఫలించడం, దీనిపై ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలో కారేరు, నల్లూరు, గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరేందుకు గ్రామ ప్రజలందరికీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్వీట్స్ పంపిణీ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్తులతో పాటు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యం...రోగులకు ఇక్కట్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పాలకుల నిర్లక్ష్యపు జబ్బు రోగులకు శాపంలా మారింది. ఉమ్మడి జిల్లాలో పేదలకు సేవలందించాల్సిన ప్రభుత్వ వైద్యం క్రమంగా దూరమవుతోంది. రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో కాలం చెల్లిన మందులుపంపిణీ చేస్తున్నారని ఇప్పటికే విమర్శలు మూటగట్టుకున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి స్పందించినా... స్థానిక నాయకులు నోరు మెదకపపోవటం చిత్తశుద్ధిని దర్పణం పడుతోంది. మరోవైపు ఆస్పత్రి సూపరింటెండెంట్ తన పారదర్శకతను చాటుకునేందుకు చేసిన ప్రయత్నం పూర్తిగా విఫలమైంది. ఏపిఎంఎస్‌ఐడిసి అధికారి డ్రగ్‌స్టోర్‌లో జరిపిన విచారణలో ఫార్మసిస్టులు, వారి పనితీరును పర్యవేక్షించాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. మరోవైపు కాకినాడ జిజిహెచ్‌లో నగదు మామూళ్లు చెల్లించనిదే అక్కడ వైద్యం లబించటం లేదని రోగులువాపోతున్నారు. ఈ అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇంకో వైపు కార్మికులకు సంజీవని అయిన ఇఎస్‌ఐ ఆస్పత్రి పైన పటారం..లోన లొటారం అన్న చందంగా తయారైంది. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ఆస్పత్రిని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇటీవలె ప్రారంభించారు. అయితే సిబ్బంది నియామకం, ఆస్పత్రి అవసరాలకు కావల్సిన సామాగ్రి, కీలకమైన మందులు ఇవ్వడంలేదని సుస్పష్టం. జిల్లాలోని పాలకులు ఇప్పటికైనా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వ వైద్యం పేదలకు చేరువ చేయాలి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలు మూడు కాదు.. నాలుగు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తాజాగా నాలుగు జిల్లాలుగా రూపాంతరం చెందటం చర్చనీయాంశమైంది. గతంలో కాకినాడ కేంద్రంగా పరిపాలన సాగిన విషయం విధితమే. ఈ నేపధ్యంలో గత ప్రభుత్వం 2022లో కాకినాడ, రాజమహేంద్రవరం, కోనసీమ పార్లమెంట్ నియోజకవర్గాలతో మూడు జిల్లాలుగా ప్రకటించింది. అయితే కొన్ని మండలాలు జిల్లా కేంద్రాలకు సుదూర ప్రాంతాలలో ఉండటంతో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపధ్యంలో అక్కడక్కడా ఉద్యమాలు సైతం జరిగాయి. అయితే తేదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టకేలకు మార్పులు, చేర్పులకు తెర తీసింది. తాజగా రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ప్రకటించటంతో పాటు కాకినాడ డివిజన్‌లో ఉన్న సామర్లకోటను పెద్దాపురం డివిజన్‌లో కలిపారు. మండపేట నియోజకవర్గాన్నికోనసీమ జిల్లాలో ఉన్న మండపేట నియోజకవర్గాన్ని పూర్తిగా తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయనున్నారు. తాజాగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను ఏ మేరకు పరిశీలిస్తారో వేచి చూడాల్సి ఉంది.

ఊరించి..ఉసూరుమనిపించి

డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ పర్యటన కోనసీమ రైతులను ఊరించి ఉసూరు మనిపించారనే అభిప్రాయం వ్యక్తమైంది. రొయ్యల చెరువుల కారణంగా కొబ్బరితోటలు ధ్వంసం అయిపోతున్న నేపథ్యంలో చేపట్టిన ఈ పర్యటనలో పవన్ కళ్యాణ్ ఎటువంటి స్పష్టమైన హామీ ఇవ్వకపోవటం రైతులను నిరాశకు గురి చేసింది. తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందని, గత ప్రభుత్వమే దీనికి కారణమని, తానేమి ముఖ్యమంత్రి కాదు అంటూచేసిన వాఖ్యలు విమర్శలకు దారి తీసాయి. గతంలో మత్స్యకారులతో సమావేశంలోనూ ఇదే తీరుగా వ్యవహరించారు. రొయ్యలసాగు ప్రారంభమైనప్పటి నుంచి భూ గర్భ జలాలు కలుషితమై కొబ్బరి తోటలతో పాటు ఇతర పంటలపైనా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. చిత్తశుద్ధితో సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన పాకులు రాజకీయ ప్రయోజనం కోసం ప్రాకులాడటం రైతులను ఆలోచింప చేసింది. ఇప్పటికైనా బాధ్యతా యుతంగా వ్యవహరించకపోతే కోనసీమ ప్రజల వ్యతిరేకతకు గురికాక తప్పదని సుస్పష్టం.

ఉత్సాహంగా బాలోత్సవం

గోదావరి బాలోత్సవం ఉత్సాహంగా ప్రారంభమైంది. రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ఈ వేడుకలకు వేదికైంది. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి తొలి రోజు 5వేల మంది విద్యార్థులు హాజరై వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థుల ఆటలు, పాటలతో కందుకూరి విద్యా సంస్థల ప్రాంగణం మార్మోగింది.

నేరాలు ఘోరాలు

6 కేసుల్లో 12 మంది అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో నమోదు అయిన ఆరు కేసుల్లో 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్‌పి జి.బిందుమాదవ్ తెలిపారు. శనివారం జిల్లా పోలీసుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా వివిధ కేసుల్లో 350 గ్రాముల బంగారం, 12 కిలోలు 400 గ్రాముల వెండి ఆభరణాలు సహా మొత్తం రూ. 59.60 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో రూ.40 లక్షల విలువైన బంగారు భరణాలు, రూ.19.60 లక్షల వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు. అన్నవరం ఇంటి దొంగతనం కేసులో 172 గ్రాములు బంగారం, 1.4 కిలోల వెండి వస్తువులు ఉన్నాయన్నారు. ప్రత్తిపాడు గోల్డ్ షాప్ దొంగతనం కేసులో 11 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు. ఈ కేసులో 11 మంది నిందితులుగా ఉన్నారని, వీరిలో ఏడుగురు కార్ గ్యాంగ్, నలుగురు లోకల్ గ్యాంగ్), 9 మందిని అరెస్ట్ చేయగా, ఇద్దరు కార్ గ్యాంగ్ పరారీలో ఉన్నారన్నారు. ప్రధాన నిందితుడి వాంగ్మూలం ఆధారంగా తాడేపల్లిగూడెం మండలంలో కర్రి సాయి చంద్రారెడ్డి ఇంటి వద్ద నుంచి 11 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ఇంకా నలుగురు నిందితులు అరెస్టు కావాల్సి ఉందని తెలిపారు. జగ్గంపేట, తుని, విజయవాడ పరిధిలో జరిగిన బ్యాగ్ లిఫ్టింగ్ కేసుల్లో జగ్గంపేట పోలీసులు మొత్తం 176 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారన్నారు.

దొంగల గ్యాంగ్ అరెస్ట్

జగ్గంపేట, తుని, గవర్నర్‌పేట తదితర ప్రాంతాల్లో నమోదు అయిన 4 కేసులకు సంబంధించిన 176 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుని, ఇద్దరు మహిళా నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులను విజయవంతంగా ఛేదించినందుకు ఎస్‌పి ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి కెవి.సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బంగారమ్మ గుడి వీధిలోని తులసి సత్యనారాయణ తాటాకు ఇల్లు శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయింది. ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే ఇంటిలోని అన్ని సామాన్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల వరకూ ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు.

మహిళ పర్సులో బంగారం చోరీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న ఆలయంలో శనివారం ఒక మహిళ ప్రదక్షణలు చేస్తుండగా ఆమె పర్సులో ఉన్న 20 గ్రాముల బంగారు నెక్లెస్‌ను గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకునేందుకు హైదరాబాదుకు చెందిన పున్నపు శివలక్ష్మి శనివారం వచ్చింది. ఆమె ఆలయ మడవీధులలో ఆమె మెడలో ఉన్న 20 గ్రాముల బంగారపు నెక్లెస్‌ను పర్సులో పెట్టుకుని ప్రదక్షణ చేస్తోంది. ఈ విషయాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె వద్ద ఉన్న పర్సును దొంగలించాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్.రాము తెలిపారు.

సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. స్వమిత్వ సర్వే పురోగతిపై కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం సర్వే, రెవెన్యూ, పంచాయితీ అధికారులతో తహశీల్దార్లు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంటి యాజమాన్య హక్కులను అందించ డానికి భారత ప్రభుత్వం స్వమిత్వ పథకం ప్రారంభిం చిందన్నారు. ఈ పథకం కింద జిల్లాలో 217 రెవెన్యూ గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు.

భోజనం చేస్తూ వివరాలు తెలుపుతున్న మహిళలు

అన్న క్యాంటీన్‌లో ఉడకని బిర్యానీ, అన్నం

ప్రజాశక్తి - రామచంద్రపురం

సామాన్యుల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లో ఆహారం రుచించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. అన్న క్యాంటీన్ల ప్రతి శనివారం భోజనానికి బదులు బిర్యాని, కూర, పెరుగు చెట్ని అందజేస్తున్నారు. శనివారం సరఫరా చేసిన బిర్యాని సరిగా ఉడకలేదని, శనగల కూర రుచిగా లేదని, పెరుగు చెట్ని నీళ్లలా ఉంటుందని, ఆహారం రుచిగా లేక క్యాంటీన్‌కి వచ్చిన మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతిరోజు వడ్డించే అన్నం కూడా సరిగా ఉడకడం లేదని వారు 'ప్రజాశక్తి'కి తెలిపారు. అదేవిధంగా అన్న క్యాంటీన్లో వడ్డించే రూ.ఐదుకే భోజనం సరిపోకపోవడంతో చిరు వ్యాపారులు రూ.10తో రెండుసార్లు భోజనం టోకెన్లు తీసుకోవాల్సి వస్తుందని వివరించారు. భోజనాన్ని రూ.10కే మార్చిసరిపడా ఆహారం పెట్టాలని, కూరలు రుచిగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని సామాన్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

శనివారం సరఫరా చేసిన ఉడకని బిర్యానీ ఇదే

బాపనయ్య చెరువులో తాగునీటి సమస్య

- మట్టితో సరఫరా అవుతున్న తాగునీరు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని బాపనయ్య చెరువు గ్రామంలో రెండు నెలలుగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజూ అరగంట కూడా మంచినీరు రావడంలేదని రెండు రోజులకు, మూడు రోజులకు ఒకసారి వచ్చే మంచినీళ్లు మట్టితో దుర్వాసనతో ఉంటున్నాయన్నారు. అవి తాగేందుకు కూడా వీలు లేకుండా పోయిందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న మంచినీటి బావి కూడా నీళ్ల పాడైపోయాయని దీంతో చేసేదేమీ లేక బయటకు వెళ్లి మంచినీరు కొని తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు చెబుతున్నారు. అదేవిధంగా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెప్పినా ఎక్కడ గ్రామంలో ఇంటింటికి కుళాయిలు నిర్మించలేదని వారు 'ప్రజాశక్తి'కి వివరించారు. బాపన చెరువులో 2007లో రూ.30 లక్షలతో మంచినీటి ట్యాంకు నిర్మించారు అప్పటి గనులు భూగర్భ శాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి దీనిని ప్రారంభించారు. అప్పటి ఎంఎల్ఎ పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగింది. గ్రామీణ రక్షిత మంచినీటి విభాగంలో 2018లో మళ్లీ దీనికి రూ. 14లక్షలతో పైపులైన్ నిర్మాణం చేపట్టారు. అప్పటి ఎంఎల్ఎ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఈ పైపులైను నిర్మాణం పూర్తయింది. ఇక్కడ వాటర్ ట్యాంకు నుంచి బాపనయ్య చెరువు, రాయి చెరువు, చేరి పోలం తదితర గ్రామాలకు సరఫరా చేసేందుకు 30 లక్షల లీటర్లు కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించినప్పటికీ రెండేళ్లుగా ఇది సక్రమంగా పనిచేయడం లేదు. పూర్తిగా మంచినీటి ట్యాంకు నిండక పోవడంతో నిత్యం తాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందని గ్రామస్తులు తెలిపారు. దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించి మంచినీటి సరఫరా పునరుద్ధరించాలన్నారు. మట్టి బురద లేని స్వచ్ఛమైన నీరు సరఫరా చేయాలని రెండు పూటలా మంచినీరు సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో ఉపయోగపడేలాగా తాగునీటి నూతులను శుభ్రపరచాలని, ఇంటింటకి కుళాయిలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై గ్రామ కార్యదర్శి వివరణ కోరగా గ్రామంలో తాగునీటి సమస్యకు కారణం ఎక్కడో బోర్ నుంచి ట్యాంకు వెళ్లే పైపులైను సక్రమంగా పనిచేయకపోవడంతో ట్యాంకు నిండడం లేదన్నారు. దీనివల్ల గ్రామస్తులకు తాగునీరు పూర్తిగా సరఫరా కావడం లేదని వివరించారు. దీనిపై వేరేచోట బోరు ఏర్పాటుచేసి తాగునీరు సరఫరా ఇచ్చేందుకు చర్యలు చేపడతామని వివరించారు.

నిరుపయోగంగా ఉన్న మంచినీటి కుళాయి, బావి

తాగునీరు రాక ఇబ్బంది పడుతున్న మహిళ

డిఇ పనితీరుపై కౌన్సిల్ ఆగ్రహం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని మున్సిపల్ డిఇ శ్రీకాంత్ పనితీరుకు వ్యతిరేకంగా సభ్యులు మొత్తం 18 మంది ఆగ్రహం వ్యక్తంచేశారు. డిఇ శ్రీకాంత్ మాకొద్దు అంటూ నినాదాలు చేశారు. పురపాలకసంఘ సమావేశం శనివారం ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 16 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిలర్లు ఆమోదించారు. అనంతరం మూడో వార్డ్ కౌన్సిలర్ అంకం శ్రీనివాస్ మున్సిపల్ డిఇపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ మున్సిపాలిటీ చేస్తున్న అవినీతి, అరాచక విధానాలు సభలో చర్చించ తగినవి కాదన్నారు. కౌన్సిలర్లను తీవ్రంగా అవమానిస్తూ అలాగే తన తోటి, కింద స్థాయి సిబ్బందిని అయితే ఆయన భయపెట్టి వేధింపులు సభలో చర్చించడం అవమానకరమని శ్రీనివాస్ దుయ్యబట్టారు. అదేవిధంగా పలు అభివృద్ధి, పారిశుధ్యం పనులకు కూడా డిఇ వాయిదాలు వేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చీఫ్ విప్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నిసార్లు చెప్పినా డిఇ శ్రీకాంత్ పనితీరు మార్చుకోవడం లేదని అన్నారు. రామచంద్రపురం మున్సి పాలిటీలోని ఉద్యోగులు, కాంట్రాక్టర్లు కౌన్సిలర్లు ఆ డిఇ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే ఆయన సెలవు పెట్టి వెళ్లిపోవడం మంచిదని సూచించారు. ఛైర్‌పర్సన్, కమిషనర్ దీనిపై డిఇ శ్రీకాంత్ ను వివరణ కోరగా డిఇ సరైన సమాధానం చెప్పలేదు. డిఇ సమాధానాలతో సంతృప్తి చెందని కౌన్సిలర్లు ఆయన చేసే అవినీతి ఎంతో ఉందని, అవి కమిషనర్ దృష్టికి తీసుకు వస్తామన్నారు.

డిఇ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్లు

ట్రాఫిక్ నియంత్రణకు మరో ఐదు వంతెనలు

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం పట్టణ నిరంతరం ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంటోంది. ఈ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఇప్పటికే రెండు వంతెనలు నిర్మాణం చేపట్టారు. మరో ఐదు వంతెనల నిర్మాణానికి వచ్చే వేసవిలో శంకుస్థాపన చేయనున్నట్లు ఆర్‌అండ్‌బి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డికి ఎంఎల్ఎ ఆనందరావు వివరించారు. శనివారం మంత్రి జనార్ధన్ కలిసి పలు రోడ్ల నిర్మాణం కుడా అవసరం ఉంటుందని అందుకు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా తన పరిధిలో అవకాశం ఉన్నంత వరకు నిధులు మంజూరు చేస్తానని మంత్రి జనార్ధన్ ఎంఎల్ఎ ఆనందరావుకు హామీ ఇచ్చారు. ఎంఎల్ఎ పలు ప్రపోజల్స్‌తో మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

స్కూల్ బస్సుల భద్రతపై తనిఖీలు

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రయివేట్ పాఠశాలల బస్సుల భద్రతపై పెద్దాపురం ఎంవిఐ కె.ప్రసాద్ శనివారం తనిఖీలు చేశారు. గోకవరం రోడ్డులో స్కూల్ పిల్లలను తీసుకు వెళ్తున్న బస్సులను ఆపి ఫిట్‌నెస్, తదితర రికార్డులను పరిశీలించారు. పిల్లలను బస్సు కండిషన్ గురించి అడిగి తెలుసు కున్నారు. బస్సులను జాగ్రత్తగా నడపాలని సూచించారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

నేను, అనగా షేక్ అంజన్ బిబి, భర్త షేక్ గాలిబ్, ఆధార్‌కార్డు, నెం.610759006941, ఇంటి. నం.3-32/1, సాలిపేట, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం నివాసిని. నా తాలూకు ఒరిజినల్ సర్టిఫికెట్లు జిరాక్స్ నిమిత్తం వేలివెన్ను నుండి ఉండ్రాజవరం వెళుచుండగా, మార్గమధ్యంలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనను నా పేరు మీద ఉన్న సర్టిఫికెట్లు దొరికిన యెడల పై అడ్రస్ లోని ఈ క్రింది నెంబర్లు, 9652626605, 9151198357 కు తెలియజేయ గలరు.

షేక్ అంజన్ బిబి
భర్త షేక్ గాలిబ్, ఇంటి.నెం.3-32/1,
సాలిపేట, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం.

పరంజ్యోతికి ఘన నివాళి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో చెలికాని రామారావు భవనంలో అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జె. సత్తిబాబు అధ్యక్షతన గుర్రాల పరంజ్యోతి 20వ వర్ధంతి సభ శనివారం నిర్వహించారు. ముందుగా పరంజ్యోతి చిత్రపటానికి పూలమాలలు వేసి వక్తలు నివాళులర్పించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం.దుర్గాప్రసాద్, పార్టీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి పి వెంకట్ నాయుడు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఎం.యేసు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.రాఘవులు తదితరులు మాట్లాడుతూ దేశంలో కార్మికులు, దళితులు, ఉద్యోగులు, యావత్ ప్రజానికం హక్కులు కోల్పోతున్నారని అన్నారు. హక్కులు కాపాడుకోవడానికి ప్రజల పోరాటాలోనికి రావాలని పిలుపునిచ్చారు. పరంజ్యోతి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుబ్బ ల ఆదినారాయణ, గంటా బాలరాజు, మహిళా సంఘం జిల్లా నాయ కులు జె.సత్యవేణి, గ్యాస్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గణేష్, గుండుపల్లి మంగమ్మ, పలివెల సుబ్బయ్య, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సభలో పాల్గొన్న నాయకులు

మూత పడిన కోటిపల్లి రేవు

ప్రయాణాల పునరుద్ధరణ ఎప్పుడో..?

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజవర్గ పరిసర ప్రాంత ప్రజలకు కోనసీమ అమలాపురం చేరుకునేందుకు అత్యంత ముఖ్యమైన రహదారి కోటిపల్లి రేవు. గత జూలై నుంచి భారీ వర్షాలతో గోదావరి వరదలు పోటు ఎత్తడంతో గోదావరి నదిలో ముందు జాగ్రత్త సరిగా కోటిపల్లి రేవులో పంట్లు పడవలు ఒడ్డుకు చేర్చి ప్రయాణాలు నిలిపివేశారు. రామచంద్రపురం నియో జకవర్గంలోని సుమారు 70 గ్రామాలకు అదేవిధంగా ఏటి గట్టు పరిసర ప్రాంత వాసులకు అమలాపురం చేరుకునేందుకు కోటిపల్లి రేవు ప్రధాన ఆధారంగా ఉంది. ఈ రేవును ఐదు నెలలుగా మూసివేయడంతో నియోజకవర్గ ప్రజలంతా ఇటు యానాం నుంచి అమలాపురం జాతీయ రహదారిపై ప్రయాణం చేయవలసి వస్తోంది. దీంతో సుమారు 60 కి.మీ దూరం ప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడింది. కోటిపల్లి రేవు నుండి అమలాపురం చేరుకోవడానికి కేవలం 20 కి.మీ ప్రయాణిస్తే సరిపోతుంది. దీంతో సమయం డబ్బులు ఆదా అవుతుంది. గత ఐదు నెలలుగా రేవు మూతపడటంతో తప్పని పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలం తా యానాం నుంచి అమలాపురం చుట్టూ తిరిగి చేరుకుం టున్నారు. అదేవిధంగా అమలాపురం పరిసర ప్రాంత ప్రజలు కాకినాడ చేరుకోవడానికి కోటిపల్లి రేవు ముక్తేశ్వరం నుండి కేవలం 45 కిలోమీటర్లు ప్రయాణిస్తే కాకినాడ చేరుకోవచ్చు. ప్రస్తుతం రేవు మూత పడటంతో అమలాపురం వాసులు యానం మీదుగా కాకినాడ చేరుకుంటున్నారు. ఇది సుమారు 70 కి.మీ వరకు ప్రయాణించవలసి వస్తుంది. అటు అమలాపురం ప్రాంత వాసులకు ఇటు రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలకు అనుసంధానంగా ఉన్న కోటిపల్లి రేవు లో తిరిగి ప్రయాణాలు పునరుద్ధరించాలని నియోజకవర్గం ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కోటిపల్లి రేవును కె.గంగవరం మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సారథ్యంలో ఎప్పటి వరకు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా కె.గంగవరం మండల పరిషత్తు కోటిపల్లి రేవు నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహిస్తుంది. గత ఏడాది ఈ రేవు పాటకు ఎవరూ ముందుకు రాకపోవడంతో బహిరంగ వేలం నిలిచిపోయింది సుమారు రూ.70 నుంచి రూ.80 లక్షల ఆదాయం చేకూరే ఈ రేవు పాట నిలిచిపోవడంతో అధికారులు నెల అద్దె ప్రాతిపదికన రేవును కాంట్రాక్టర్లకు అప్పగించారు. జూలై నుంచి వరదలు రావడంతో కాంట్రాక్టర్లు కూడా రేవు ప్రయాణాలు నిలిపివేశారు. ప్రస్తుతం కోటిపల్లి రేవు నుండి మధ్యలోనే పెరుగులంక దాటిన తర్వాత ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ వారిధి కొట్టుకుపోయింది. భారీ వర్షాలకు వరదలకు ఈ వారధి కొట్టుకపోవడంతో ప్రయాణాలు ఎలా పునరుద్ధరించాలని దీనిపై కాంట్రాక్టర్లు అధికారులు మల్లగుల్లలు పడతున్నారు. వీలైనంత త్వరగా రేవును పునరుద్ధరిస్తే బాగుంటుందని నియోజకవర్గ ప్రజలు రాజకీయ నాయకులు పైనా ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదావరి హెడ్ వర్క్స్ అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

కోటిపల్లి రేవులో పంటు ప్రయాణాలు (ఫైల్)

ఐదు నెలలుగా ప్రయాణాలు నిలిచిపోయిన కోటిపల్లి రేవు

ఎంపిడిఒ వివరణ

కోటిపల్లి రేవులో ఐదు నెలలుగా పడవ ప్రయాణాలు నిలిచిపోవడంపై ప్రజాశక్తి కె.గన్నవరం ఎంపిడిఒ నందమూరి శ్రీనివాసరావును వివరణ కోరగా.. ధవళేశ్వరం హెడ్ వర్క్స్ ఇఇ కోటిపల్లి రేవు పరిశీలించారన్నారు. అయితే దీనిపై రూట్ పర్మిషన్ ఇవ్వాల్సి ఉందని ఎంపిడిఒ తెలిపారు. దీనికి రూట్ పర్మిషన్ కోసంపై అధికారులతో మాట్లాడామని పర్మిషన్ వచ్చి న వెంటనే మండల కమిటీలో దీనిపై చర్చించి జిల్లా పరిషత్తు అనుమతికి పంపిస్తామన్నారు. ఈనెలాఖరకు రేవులో ప్రయాణాలు పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

పంట కాలువ వద్ద తూరల ఏర్పాటు

ప్రజాశక్తి - కొత్తపేట

పంట కాలువ వద్ద శనివారం తూరలు ఏర్పాటు చేశారు. మోడేకుర్రు మెయిన్ రోడ్ నుంచి సజీవ్ నగర్ మీదుగా పుల్లెట్టుకుర్రు గ్రామం వెళ్లే మార్గంలో నూతన రోడ్డు నిర్మాణం కొరకు ఎంఎల్ఎ బండారు సత్యానందం రూ.1.50 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయం విదితమే. అదే విధంగా ఆ రోడ్డు మార్గంలో పంటకాలువకు శిథిలా వ్యవస్థలో ఉన్న తూరలు స్థానంలో కొత్తగా ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ కూడుపూడి రామలక్ష్మివెంకటేశ్వర్లు దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. స్పందించి సంబంధిత అధికారులతో, కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. అధికారుల అనుమతితో పంట కాలువ వద్ద పాత తూరలు తొలగించి వాటి స్థానంలో కొత్తగా తూరలు ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారమవడంతో ఆప్రాంతంలో ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్‌జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.31/2025 in O.S.No.30/2020

Between:-
సానబోయిన సత్యనారాయణమూర్తి ...D.Hr
And
1. కముజు వీర వెంకట రామచంద్రరావు తండ్రి సత్యనారాయణ, క్రాపశంకరాయగూడెం, అయినవిల్లి మండలం
2. కముజు దుర్గాలక్ష్మి భర్త వీర వెంకట రామచంద్రరావు, క్రాపశంకరాయగూడెం,అయినవిల్లి మండలం ...J.D.rs

ఈపైన E.P. ని D.Hr, J.D.rs పై డిక్రి బాకీ వసూలుకు నిమిత్తం J.D.rs తాలూకు E.P. ని షెడ్యూలు దాఖలు ఆస్తిని వేలం వేయించి వసూలు ఇప్పించమని మున్నగు పరిహారములు కోరుచు దాఖలు చేసియున్నారు.సదరుJ.D.rs తాలూకు ఈదిగువ పేర్కొన్న షెడ్యూలు ఆస్తికి (E.P.Schedule Property) వేలం నిమిత్తం వాయిదా **ది.15-12-2025**వ తేదీ అయివున్నది. వాయిదా రోజు ఉదయం **గం॥10.30ని॥** లగాయతు పై కోర్టు నందు పై కోర్టు వారిచే వేలం నిర్వహించబడును. ఆసక్తి గల వారు స్వయంగా వేలం పాటలో పాల్గొని పాడుకోవచ్చును. వివరములకు శ్రీ కోర్టువారి నజారత్ ఆఫీసు నందు గాని, D.Hr,అడ్వకేట్స్ వారి ఆఫీసును సంప్రదించి తెలుసుకోవచ్చును.

(E.P.Schedule Property)
(వేలం ఆస్తి వివరం)

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా (పూర్వం తూర్పుగోదావరి జిల్లా) ముమ్మిడివరం మండలం, ముమ్మిడివరం సబ్‌రిజిష్ట్రీ, కొత్తలంక గ్రామం తాల్యూ, జిరాయితీ, పల్లం భూమి య.0-50 సెంట్లు, రి.స.నెం.643/1 నకు హద్దులు.
తూర్పు : కంచర్ల సూర్యనారాయణ మూర్తిగారి భూమి, **దక్షిణం** : కోర్ల సుబ్బారావు గారి భూమి, **ఉత్తరం** : కంచర్ల సూర్యనారాయణ మూర్తి గారి భూమి, **పడమర** : పితాని చంద్రరావు గారి భూమి ఈ హద్దులు మధ్య య.0-50సెంట్లు పల్లం భూమి నానాఫల వృక్షములు మామూలు వీధి మార్గము సర్వం సహా.
D.Hr Value : Rs.5,00,000/-
Amin Value : Rs.15,00,000/-
J.Dr. Value not known

కుచ్చర్లపాటి తాతాంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
కుమారి మట్ట రమ్య
ముమ్మిడివరం అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.28-11-2025 9440041751,9440528135

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
M.V.O.P.No.468/2022

Between:-
Kona Anantha Padmaja Lakshmi and 2 Others ...Petitioners
And
Yadla Pavan and 2 Others ...Respondents

R6. Gokula Finance Limited, Rep.,by its Manager, Sri Krishna Nilayam 2nd Floor, Sri Gokul TVS, RTC Complex, Internal Road, Rajahmahendravaram, E.G.Dt.

పై నంబరు పిటిషన్‌లో 6వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.12-12-2025సం॥రం** తేదీ **ఉదయం 10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీకోర్టువారు తీర్మానించెదరు
(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
T.B.K.సత్యేంద్రకుమార్
రాజమండ్రి అడ్వకేట్
28-12-2025 రాజమండ్రి

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
A.R.B.E.P.No.117/2025 in M.V.O.P No.221/2019

Between:-
Godi Prasad Babu ...DHR/Petitioner
And
Shaik Karimulla & Anothers ...JDRs/Respondents

To.JDR1. Shaik Karimulla S/o.Khaja Babu, Muslim, Aged 33 years, Driver of Maruthi Zen LX car bearing No.AP5S6698, D.No.2-4-53/11, Manga Street, Municipal Colony, Amalapuram.

పైనెంబరు ఇ.పి.లో1వ జె.డి.ఆర్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 22-12-2025 సం॥రం తేదీ ఉదయం గం॥10.30ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P.లో మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
C.దీప్తినీరజ
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
29-11-2025 సెల్.9878422449

In the Court of the VI Additional District Judge at Kakinada
O.S.No. 80/2025

Between:-
Pinisetti Venkateswara Rao ...Plaintiff
And
Chavvakula Sravani ...Defendant

To. defendant:-
Chavvakula Sravani W/o. Chavvakula Srinivasu, Business, D.No.1-69, Main Road, Repuru Village, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.10-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO(VENU)
Advocate, Kakinada
Cell.9866211196

In the Court of the VI Additional District Judge at Kakinada
I.A.No.593/2025, O.S.No. 80/2025

Between:-
Pinisetti Venkateswara Rao ...Petitioner/Plaintiff
And
Chavvakula Sravani ...Respondent/Defendant

To. Respondent:-
Chavvakula Sravani W/o. Chavvakula Srinivasu, Business, D.No.1-69, Main Road, Repuru Village, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్ లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.10-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO(VENU)
Advocate, Kakinada
Cell.9866211196

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P.No.49/2013, O.S.No.113/2010

Between:-
మారిశెట్టి సత్తిరాజు ...పిటిషనరు / D.H.R
మరియు
పండు జాన్‌బాబు And Another ...రెస్పాండెంట్లు / J.D.R.s

To.
1. పండు జాన్‌బాబు తండ్రి ముసలయ్య, కూనవరం గ్రామం, ఉప్పలగుప్తం మండలం
2. బొంతు సోమబ భర్త పండు జాన్‌బాబు
-do- -do-

పై దావా డిక్రి బాకీ వసూలు నిమిత్తం E.P. పిటిషను షెడ్యూలు ఆస్తి రెస్పాండెంట్లుకు చెందినది కోర్టులో వేలం వేయించి వసూలు యిప్పించవలసినదిగా పిటిషను దాఖలు చేయగా కోర్టువారి ప్రొసీడింగ్సు ప్రకారం రెస్పాండెంట్లుకు ఆర్డరు 21 రూలు 66 సి.పి.సి వేలం నోటీసు ఆర్డరు యిచ్చినందున రెస్పాండెంట్లుకు కోర్టు ద్వారా నోటీసులు పంపించిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపమని ఉత్తర్వులు యిచ్చియున్నారు. **ది.04-12-2025** సం॥తేదీన ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, న్యాయవాది వారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

షెడ్యూలు
తూర్పుగోదావరిజిల్లా (ప్రస్తుతం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా) కూనవరం పంచాయితీ ఉప్పలగుప్తం మండలం 1/3rd వాటా in RCC బిల్డింగు BEARING యింటి నెంబరు 1-06 య.0.06 సెంట్లులో R.S.No.153/1 కు హద్దులు.
తూర్పు : బొంతు ప్రసాదు భూమి
దక్షిణం : పెయ్యల వీర రాఘవులు మరియు మెరక జగన్నాధం భూమి
పడమర, మరియు ఉత్తరం : పెయ్యల నరసమ్మ భూమి
పిటిషనరు విలువ : రు.1,50,000/-
నల్లా ప్రభాకర్, నల్లా సురేష్
అమలాపురం పిటిషనర్లు న్యాయవాదులు
ది.28-11-2025 అమలాపురం